శుక్రవారం 02 ఆగస్టు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



WANTED REPORTERS

విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell : 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జ్‌లతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com





ఏనాటికైనా ధర్మమే గెలుస్తుందని 2004లోనే చెప్పా: మంద కృష్ణ మాదిగ 2లో



ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్.. మళ్లీ గవర్నర్ వద్దకు ఫైలు 2లో



'చాక్లెట్ వడాపావ్'.. అంట... ఈ తిక్కలక్క చేసిన ప్రయోగం చూస్తే..! 3లో



కేరళలో మృత్యు కేళి.. మట్టిదిబ్బలకు 294మంది బలి... గ్రౌండ్ జీరోలో రాహుల్, ప్రియాంక 3లో

# ధరణి ఔట్

## కొత్త రేషన్ కార్డులకు గ్రీన్ సిగ్నల్..!

## రాష్ట్ర కేబినెట్ సంచలన నిర్ణయం



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 1:** రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న అంశాలకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధి విధానాలపై మంత్రిమండలి కీలక నిర్ణయం తీసుకుంది. ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పోర్టల్ తీసుకువస్తూ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర కేబినెట్ భేటీ అయ్యింది. సుమారు గంటన్నర పాటు తెలంగాణ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ మీటింగ్ లో అనేక కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఇందులో భాగంగా.. అసెంబ్లీలో ప్రవేశ పెట్టాల్సిన పలు బిల్లులపై మంత్రివర్గం చర్చించింది.

6 గ్యారంటీలతో పాటు ఇతర సంక్షేమ పథకాలకు తెల్లరేషన్ కార్డునే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజల నుంచి విపరీత డిమాండ్ ఏర్పడింది. అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో 2 రోజుల క్రితం ప్రకటించారు. ఈ మేరకు రేషన్ కార్డుల జారీకి అర్హతలు, విధి విధానాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించింది. ఈ మేరకు విధివిధానాల ఖరారుకు కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటుకు ఆమోదముంద్ర వేసింది కేబినెట్. రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు విడివిడిగా ఇవ్వాలని నిర్ణయించింది.

అలాగే, స్కిల్ యూనివర్సిటీ, రేషన్ కార్డులు, జాబ్ క్యాలెండర్, రైతు భరోసా విధివిధానాలపై చర్చించింది. పంచాయతీరాజ్ చట్ట సవరణ, ట్రిబుల్ ఆర్ పరిధిలోని పంచాయతీలను కార్పొరేషన్లలో విలీనం చేయడంపై చర్చించి కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందు కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉంటారు. ఇక.. క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు ఆర్థిక సాయంతోపాటు గ్రూప్-1 ఉద్యోగాలు ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది.

ఇక ధరణి స్థానంలో కొత్తగా భూమాత పేరుతో సేవలు అందుబాటులోకి తీసుకోవాలని కేబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. అలాగే గౌరవెల్లి ప్రాజెక్టు రూ.437 కోట్లను కేటాయిస్తూ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఇంకా జాబ్ కేలండర్ ను సైతం ఆమోదించింది. ప్రకృతి విపత్తుతో విలవిలలాడిన వాయనాడ్ ప్రాంతానికి అండగా ఉండాలని కేబినెట్ నిర్ణయించింది. మృతులకు సంతాపం తెలిపిన తెలంగాణ కేబినెట్, అక్కడి బాధితులకు సాయం చేయాలని నిర్ణయించింది.



### సీఎం ఛాంబర్ ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ధర్నా..

## బలవంతంగా తరలించిన మార్షల్స్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 1: సబితా ఇంద్రారెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని బీఆర్?ఎస్ నేతల ఆందోళన గురువారం కూడా కొనసాగింది. అసెంబ్లీలో గులాబీ నేతలు సీఎం తీరుపై నిరసనకు దిగారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల బ్యాడ్జీలతో శాసనసభకు వచ్చారు. ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాల్సిందే అని డిమాండ్ చేస్తూ కేటీఆర్ నాయకత్వంలో అసెంబ్లీలో పోడియం వద్ద ఆందోళన చేపట్టారు. తరువాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం ఛాంబర్ ముందు బైఠాయించారు. ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పేవరకు ఆందోళన విరమించేది లేదని తేల్చిచెప్పారు. దీంతో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మార్షల్స్ బలవంతంగా బయటకు తీసుకొచ్చారు. బయట వారిని అరెస్ట్ చేసిన తరువాత, పోలీస్ వాహనంలోనే వారిని తెలంగాణ భవన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ సభ్యులు మండిపడ్డారు.

### హరీశ్‌రావు వెనుక తొంగి తొంగి చూస్తున్న రేవంత్...

## 20 ఏండ్ల నాటి వీడియోతో కౌంటర్




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 1: అసెంబ్లీలో కాంగ్రెస్- బీఆర్ఎస్ పార్టీ నేతలు పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే అప్పట్లో హరీశ్ రావుకు మంత్రి పదవి వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు.. రేవంత్ రెడ్డికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 20 ఏళ్ల క్రితం నాటి ఓ పాత వీడియోను పోస్ట్ చేశారు. అందులో ఢిల్లీలో హరీశ్ రావు మీడియాతో మాట్లాడినట్లుగా ఉంది. పైగా హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతుంటే.. వెనుక రేవంత్ రెడ్డి తొంగి తొంగి చూస్తున్నారు. ఈ వీడియోతో హరీశ్ రావు ఘాటు కౌంటర్ ఇచ్చారు. "రేవంత్ రెడ్డి.. నాకు మంత్రి పదవి ఎవరి భిక్ష వల్లనో రాలేదు. సోనియా గాంధీ కోరిక మేరకు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేరాం తప్ప పదవుల కోసం కాదు. నాకు మంత్రి పదవి వచ్చినపుడు టీ ఆర్ఎస్‌నే ఉన్నావ్.. ఆ ఊరేగింపులోనూ ఉన్నావు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేసినప్పుడు కూడా నా వెనకే ఉన్నావ్, తొంగి తొంగి చూశావ్. ఇదంతా నీ కళ్ల ముందు జరిగిందే. కానీ ఇవేమి తెలియనట్లు చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నావంటూ హరీశ్ రావు అన్నారు.చీఫ్ మినిస్టర్ గా కాకుండా, చిల్లరగా మాట్లాడే చీఫ్ మినిస్టర్ గా వ్యవహరిస్తున్నావు." అని హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు.

# ఆ ఇద్దరు అక్కలు నన్ను మోసం చేశారు

## అప్పటి కేసుల్లో ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నా: సీఎం రేవంత్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 1: 'బీఆర్?ఎస్? రాజకీయ పాచికలతో సభను స్తంభింపజేస్తుంది. అక్కలను అడ్డం పెట్టుకుని బీఆర్?ఎస్? రాజకీయం చేస్తోంది. సబిత, సునీతను సొంత అక్కలుగానే భావించా. ఒక అక్క నన్ను నడిబజారులో వదిలేసినా ఏం అనలేదు. ఇంకొక అక్క కోసం ఎన్నికల ప్రచారానికి వెళ్లాను. అప్పటి కేసుల్లో ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నా. ప్రచారానికి వచ్చిన తమ్ముడిపై కేసులు ఎత్తివేయాలని ఎప్పుడైనా చెప్పారా? అని ప్రశ్నించారు. పార్టీని వదిలివెళ్లిన వారిలో ఒకరు మహిళా కమిషన్? ఛైర్మన్? పదవి తెచ్చుకున్నారని, ఇద్దరు ఎమ్మెల్యేలు అయ్యారని' సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు.తన కుటుంబ సభ్యురాలు సీతక్క పట్ల ఎంత అవమానకరంగా మాట్లాడారని సీఎం రేవంత్? రెడ్డి ఆవేదన చెందారు. సీతక్కను అవమానించేలా సోషల్? మీడియాలో మీమ్స్? పెట్టడమేనా మీ నీతి అని ప్రశ్నించారు. ఆదివాసీ ఆడబిడ్డను అవమానించవచ్చా అని అడిగారు. ఎవరి ఉచ్చులో పడి తప్పుదోవ పడుతున్న అక్కలను తాను చెబుతున్నది ఒక్కటే మీరు నమ్ముకున్న వ్యక్తి సొంత చెల్లెలే తిహాడ్? జైలులో ఉన్నారని గుర్తు చేశారు. వారిని అరెస్టు చేయవద్దని అవసరమైతే తమ చెల్లెలను ఏడాదిపాటు జైలులో ఉంచమని బేరసారాలు చేసుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు.



### ఘనంగా బీఆర్ఎస్ నేత ఎర్రబోలు నరసింహ్మారెడ్డి పుట్టిన రోజు



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 1:** అంబర్ పేట బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబోలు నరసింహ్మారెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం అంబర్ పేట శ్రీరమణ చౌరస్తా వద్ద నిర్వహించిన వేడుకలకు పలువురు బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి నరసింహ్మా రెడ్డి చే భారీ కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాంక్షలు తెలిపారు.

### మహిళా లోకానికి సీఎం క్షమాపణ చెప్పాలి

#### కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 1:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆమె మాట్లాడుతూ...గౌరవప్రదమైన శాసనసభను కౌరవసభగా మార్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని అసెంబ్లీ సాక్షిగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు.నిండు సభలో సబిత కంటతడి పెట్టించిన కాంగ్రెస్‌కు తగిన శాస్తి జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు.తమ ప్రజాపాలన అంటూ చెప్పుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి.. రాక్షస పాలన సాగిస్తున్నారని ఆమె ఆరోపించారు.

### ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై

## సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

#### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 1: ఎంతో కాలంగా కోర్టులో ఉన్న ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ పై గురువారం సుప్రీంకోర్టు కీలక తీర్పును ప్రకటించింది. వర్గీకరణ పై విచారణ జరిపిన ఏడుగురు సభ్యులలో ఆరుగురు వర్గీకరణను సమర్థించారు. దీంతో కోర్టు గురువారవ 6:1 మెజారిటీతో తీర్పు వెల్లడించింది. ఎస్సీలు చాలా వెనుకబడిన వర్గాలుగా ఉన్నారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల వర్గీకరణ అవసరం వర్గీకరణ చేసే వెసులుబాటు రాష్ట్రాలకు ఉండాలని సుప్రీంకోర్టు తెలిపింది. కాగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. పేదలకు న్యాయం జరగాలన్నదే మా ప్రభుత్వ ఉద్దేశం. ప్రభుత్వ ఫలాలు అందరికీ అందాలని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి తెలిపారు.



### సమయపాలన లేని ఆర్టీసీ బస్సు...

## పటేల్ నగర్ చౌరస్తాలో ప్రయాణికుల పాట్లు



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 1: ఆర్టీసీ బస్సు ఏ సమయానికి వస్తుందో తెలియదు. ఈరోజు ఒక టైం, రేపు మరో టైం. ఆర్టీసీ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండటం వల్ల కాలేజీలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్ చౌరస్తా నుంచి బయలుదేరే ఆర్టీసీ బస్సు పరిస్థితి. ఉప్పల్ డిపోకు చెందిన113 ఎం/ జెడ్ ఆర్డినరీ బస్సు పటేల్ నగర్ చౌరస్తా నుంచి ప్రతిరోజు గతంలో ఉదయం ఎనిమిది గంటల పది నిమిషాలకు బయల్దేరి మెహదీపట్నం వెళ్ళేది. ఈ సమయం వివిధ కళాశాలకు వెళ్లే విద్యార్థులకు పూర్తిగా అనుకూలంగా ఉండేది. అయితే గత జులై 14న ఈ ఆర్టీసీ బస్సు టైమింగ్ మార్చారు. ఉదయం 8 గంటలకే ఈ బస్సు వెళ్లి పోయేది దీనిపై కళాశాల విద్యార్థులు, ప్రయాణికులు బిజెపి ఓ బి సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి ఆనంద్ గౌడ్ కు ఫిర్యాదు చేయడంతో ఆర్టీసీ అధికారులతో మాట్లాడి పాత టైమింగ్ ప్రకారమే బస్సు బయలుదేరే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆర్టీసీ అధికారులు. మళ్లీ ఈ బస్సు టైమింగ్ మార్చారు. గురువారం ఈ బస్సు ఉదయం ఎనిమిది గంటలకే వెళ్లిపోవడంతో విద్యార్థులు ముఖ్యంగా బాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సు ముందే వెళ్ళిపోతుండడంతో విద్యార్థులు తప్పనిసరి పరిస్థితుల్లో ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుంది. విద్యార్థులు ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పాత టైమింగ్ ప్రకారమే ఉదయం 8 గంటల పది నిమిషాలకు బస్సు నడపాలని. కొత్త టైమింగ్ ను రద్దు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పాత టైమింగ్ ప్రకారమే పటేల్ నగర్ నుంచి బస్సు నడపాలని డిమాండ్ చేస్తున్నారు.

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శుక్రవారం 02 ఆగస్టు 2024




## ఎస్సీ వర్గీకరణపై.. ఏపీ సీఎం చంద్రబాబు ఇంట్రెస్టింగ్ కామెంట్స్

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 1: ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రియాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా సున్నిపెంట సభలో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఎస్సీ కులాలను ఏబీసీడీ వర్గీకరణ సబబు అని చెప్పింది.. 1996-97 ప్రాంతంలో ఎస్సీ వర్గీకరణ చేశా.. సామాజిక న్యాయం కోసమే ఎస్సీ వర్గీకరణ చేశామని చెప్పుకొచ్చారు. దామాషా ప్రకారం అన్ని కులాలకు న్యాయం చేయాలి అనేదే తెలుగుదేశం పార్టీ సిద్దాంతం.. నాడు కమిటీ వేసి ఎస్సీ వర్గీకరణ తెచ్చాం.. నేడు సుప్రీం కోర్టు దాన్ని ధృవీకరించింది.. ప్రతి కులానికి, ప్రతి వర్గానికీ న్యాయం చేయటమే తెలుగుదేశం పార్టీ సిద్దాంతం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు.





## ఏనాటికైనా ధర్మమే గెలుస్తుందని 2004లోనే చెప్పా

### మంద కృష్ణ మాదిగ

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 1:ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు ఇచ్చింది. విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సుప్రీం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హర్షం వ్యక్తం చేశారు. 20 ఏళ్ల పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. ఏనాటికైనా ధర్మమే గెలుస్తుందని 2004 నవంబర్ 5న చెప్పానన్నారు. అధర్మమే తాతాక్కలిమైనా.. చివరకు ధర్మమే గెలుస్తుందని ఆనాడే చెప్పా అని మందకృష్ణ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ రాజధాని ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ 'వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకే ఉందని సుప్రీంకోర్టు చెప్పింది. మా 30 ఏళ్ల అలుపెరగని పోరాటానికి విజయం లభించింది. ఈ పోరాటంలో ఎంతో మంది అసువులు బాశారు. వర్గీకరణ ఉద్యమాన్ని దెబ్బతీయడానికి ఎన్నో కుట్రలు జరిగాయి. సహనం కోల్పోకుండా పట్టుదలతో పోరాటం చేసి విజయం సాధించాం. 1994లో ప్రకాశం జిల్లా ఈదుమూడిలో వర్గీకరణ ఉద్యమాన్ని ప్రారంభించాం. జాతికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు పోరాడాం. న్యాయం కోసం ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలబడ్డ వారందరికి ఈ విజయం అంకితం' అని అన్నారు.

## ఈఏపీసెట్ రెండో దశ ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు పూర్తి

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 1: తెలంగాణ ఈఏపీసెట్ 2024 ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. ఇప్పటికే మొదటి విడత సీట్ల కేటాయింపు పూర్తికాగా.. తాజాగా రెండో విడత కౌన్సెలింగ్‌కు కూడా సీట్లను కేటాయించారు. రెండో విడత కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన అభ్యర్థుల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. సీట్లు పొందిన అభ్యర్థులు లాగిన్‌లో సైన్-ఇన్ ద్వారా అలాట్‌మెంట్ ఆర్డర్‌ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు తమకు ఏ కాలేజీలో సీటు వచ్చిందో తెలుసుకోవాలంటే.. తమ ఈఏపీసెట్ హాల్‌టికెట్ నంబర్, లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. షెడ్యూల్ ప్రకారం.. ఆయా కాలేజీల్లో సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 1, 2 తేదీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. తుది దశ ప్రవేశాల ప్రక్రియ

### తుది విడత కౌన్సెలింగ్ ఎప్పటినుంచంటే..?



ఆగస్టు 8వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఆగస్టు 9న సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఆగస్టు 9, 10 తేదీల్లో వెబ్ ఆప్షన్ల నమోదు, ఆగస్టు 13వ తేదీన మూడో విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. ఆగస్టు 10 న వెబ్ ఆప్షన్ల ఫ్రీజింగ్ ఉంటుంది. ఆగస్టు 13 తాత్కాలికంగా సీట్లు కేటాయింపు ఉంటుంది. ఇక అదే రోజు సెల్ఫ్ రిపోర్టింగ్ కూడా చేయాల్సి ఉంటుంది. ఆగస్టు 13 నుంచి 15 వరకు ట్యూషన్ ఫీజు చెల్లింపు, వెబ్ సైట్ ద్వారా స్వయంగా రిపోర్టింగ్ చేయాలి. ఆగస్టు 16 నుంచి 17 వరకు కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాలి. ఆగస్టు 17న కాలేజీల వారీగా సీట్లు పొందిన విద్యార్థుల వివరాలు ప్రకటిస్తారు. కాగా రాష్ట్రంలోని 175 ఇంజినీరింగ్ కాలేజీల్లో మొత్తం 86,509 సీట్లు అందుబాటులో ఉండగా.. రెండు విడతల కౌన్సెలింగ్ లలో 81,490 సీట్లు భర్తీ అయ్యాయి. ఇంకా 5019 సీట్లు అందుబాటులో ఉన్నాయి. మిగిలిపోయిన సీట్లకు తుది విడతలో సీట్లు కేటాయిస్తారు.

## కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి: ఎమ్మెల్యే సబిత

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 1: కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఎంతసేపూ కేసీఆర్‌ను తిట్టడం కాదు.. సమర్థ పాలనపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. శాసనసభలో తాను కనిపిస్తేనే.. సీఎం రేవంత్‌రెడ్డికి కంటగింపుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణభవన్‌లో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డితో కలిసి ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మహిళల పట్ల సీఎం ప్రవర్తించిన తీరుపై విమర్శలు గుప్పించారు. సభలో మాట్లాడే అవకాశం 4 గంటలు నిల్చున్నా కూడా మైక్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

"మేం ఇప్పటి వరకు ఎంతోమంది సీఎంలను చూశాం. వైఎస్ఆర్, చంద్రబాబు, కేసీఆర్ మహిళలకు సభలో ఎంతో గౌరవం ఇచ్చేవారు.

### తుది విడత కౌన్సెలింగ్ ఎప్పటినుంచంటే..?



మహిళలకు అవకాశం తెలిపేవారు. సభలో 9 మంది మహిళా సభ్యులు.. మాట్లాడే అవకాశమే రావట్లేదు. ఎస్సీ వర్గీకరణపై మాట్లాడుదామనుకుంటే మైకు ఇవ్వలేదు. పార్టీ మారటం పెద్ద నేరమైతే.. ఇప్పుడు కాంగ్రెస్‌లోకి తెరాస ఎమ్మెల్యేలు రాలేదా? రాహుల్ గాంధీ మిమ్మల్ని నమ్మితే మీరు ఆయన బతుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ చేస్తారా? నా వల్లే సీఎల్పీ పదవి పోయిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు ఎస్సీ నేతకు సీఎం పదవి ఇచ్చారు ఆయన ఎందుకు అడగలేదు? సభలో లేని ఎమ్మెల్సీ కవిత గురించి ఎందుకు ప్రస్తావించాలి? ఆడబిడ్డ అయితే.. శత్రువు కుమార్తె అయినా జాలి చూపే సమాజం మనది. మమ్మల్ని అవమానించిన తీరును రాష్ట్రమంతా గమనించింది. రాష్ట్రంలో, హైదరాబాద్‌లో మహిళలకు భద్రత కరువైంది"అని సబిత అన్నారు.

## అసెంబ్లీలో స్కిల్ యూనివర్సిటీ బిల్లు పై సీఎం రేవంత్ రెడ్డి



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 1: అసెంబ్లీలో స్కిల్ యూనివర్సిటీ బిల్లు పై గురువారం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. అసెంబ్లీలో స్కిల్ యూనివర్సిటీ బిల్లు పై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ దేశంలో కరువు విలయతాండవం చేస్తుంది. ఆనాడు దేశంలో 90శాతం పైగా జనాభా వ్యవసాయం, కులవృత్తులు, చేతి వృత్తుల మీద అధారపడి జీవిస్తున్న క్రమంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మొట్టమొదటి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పంచవర్ష ప్రణాళిక విధానం తీసుకుని వచ్చారన్నారు. ఇందులో వ్యవసాయం, విద్యకు ఎంతో ప్రాధాన్యతనిచ్చారని తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తెచ్చారు. ఇందిరాగాంధీ చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇచ్చి ప్రోత్సహించారు. రాజీవ్ గాంధీ దేశానికి సాంకేతికను అందుబాటులోకి తీసుకొచ్చారు. హైదరాబాద్ లో ఐటీ రంగ అభివృద్ధికి ఆనాడు రాజీవ్ గాంధీ పునాదులు వేశారని తెలిపారు. ప్రపంచంలో మార్పులకు అనుగుణంగా మన విధానాల్లో మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో నైపుణ్యం ఉన్నవారి కొరత ఉందన్నారు. వృత్తి నైపుణ్యం లేకపోవడం వల్ల నిరుద్యోగం పెరుగుతోందన్నారు. అందుకే అందరికీ అన్ని రకాల నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేబోతున్నామని తెలిపారు. యంగ్ ఇండియా పత్రిక మహాత్మాగాంధీ మొదలు పెట్టారని తెలిపారు. మహాత్మాగాంధీ స్ఫూర్తితో యూనివర్సిటీని ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు.

## బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఓ ఒక్క రాష్ట్రంలోనైనా రుణమాఫీ చేసి చూపించగలరా?

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 1: చాలా మంది రైతులకు రుణమాఫీ జరగలేదంటూ బీజేపీ నాయకులు ఒక ప్రకటన విడుదల చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఆరోపణ చేయడం నిజంగా విడ్డూరంగా ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు."2022 కల్లా రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న వాగ్దానాలు ఏమయ్యాయి? రైతుల ఆదాయం రెట్టింపు కాదు కదా, కనీసం నికరాదాయంలో, గత పది సంవత్సరాలలో పెరిగిన ఖర్చులతో పోల్చుకుంటే, పెరగని వాళ్ళందరినీ బీజేపీ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి అడిగితే మీ దగ్గర సమాధానం ఉందా?.. స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేసి, రైతులను ఆదుకోమని, రాజధాని వీధులకు వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్న వారి విజప్తులు ఎప్పుడన్న పట్టించుకున్నారా? బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా రుణమాఫీ చేసి చూపించగలరా? కొన్ని లక్షల కోట్లు ఎగ్గొట్టిన పారిశ్రామిక వేత్తల నుంచి నిధులు రికవరీ చేసి దేశవ్యాప్తంగా ఉన్న రైతుల రుణమాఫీ చేయగల నిబద్ధత మీకుందా?.. కేంద్ర ప్రభుత్వం ఎరువుల మీద రాయితీ ఇస్తుందని అని చెప్పడం తప్ప రైతాంగానికి ప్రత్యేకంగా చేసేందేమిటి అన్న దానికి సమాధానం చెప్పగలరా?.. పామాయిల్ మీద దిగుమతి పన్ను తొలగించి, పామాయిల్ రైతుల నోట్లో మట్టి కొట్టింది కేంద్రప్రభుత్వ పెద్దలు కాదా?" అంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రశ్నలు గుప్పించారు.

## ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్



### మళ్లీ గవర్నర్ వద్దకు ఫైలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 1: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ అసెంబ్లీలో జరిగిన కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో వెల్లడించారు. ఇటీవల రాష్ట్ర గవర్నర్ ప్రభుత్వానికి తిరిగి పంపించిన ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి కేబినేట్ చర్చించింది. తిరిగి ఇద్దరి పేర్లను గవర్నర్ ఆమోదానికి పంపించాలని నిర్ణయం తీసుకుంది. కేరళ వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడి చాలా మంది చనిపోయారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున సాయం, గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణానికి ఆమోదం, దాదాపు రెండు వేల ఎకరాల భూసేకరణకు నిర్ణయం, నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తగిన చర్యలు, అవసరమైతే ఇథనాల్, విద్యుత్తు ఉత్పత్తికి అక్కడి ఫ్యాక్టరీల్లో ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని చర్చించినట్లు తెలిపారు. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటిని శామీర్ పేట చెర్వు నింపి, అక్కడి నుంచి హైదరాబాద్‌లో ఉన్న జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు తరలించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు.





## పింఛన్ల పంపిణీ విజయవంతంగా సాగడం హర్షణీయం : ఏపీ డిప్యూటీ సీఎం పవన్

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 1: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలన ప్రారంభమయ్యాక పెంచిన సామాజిక పింఛన్లను రెండో నెలలోనూ విజయవంతంగా లబ్ధిదారులకు ఇంటి దగ్గరే పంపిణీ చేశారు అని ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ తెలిపారు. 64 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు రూ.2737.4 కోట్ల మొత్తాన్ని గురువారం ఉదయం నుంచీ ఇంటింటికీ వెళ్ళి పెన్షన్లు అందించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపొందించిన కార్యక్రమం ప్రజలకు చేరువైంది అని పేర్కొన్నారు. అందరూ హర్షించేలా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను.. గత పాలకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అతలాకుతలం చేసినా సంక్షేమ పథకాల అమలుకి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు.

## ఏపీ సున్నిపెంటలో ప్రజా వేదిక సభ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 1: శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు.. ఆ తర్వాత శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించి.. కృష్ణా నదికి నది హారతి ఇచ్చారు.. అనంతరం సున్నిపెంటలో ప్రజా వేదిక సభలో మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు.. రాబోయే రోజులు అన్ని మంచి రోజులు ఉండాలని కోరుకుంటున్నాను అని ఆకాక్షించారు.. భ్రమరాంభ మల్లికార్జున స్వాముల వారిని దర్శించుకున్నా.. శ్రీశైలం జలాశయం జులై నెలలో నిండింది.. రాయలసీమలో కరువు లేకుండా చేయడం మన సంకల్పం కావాలి అన్నారు. కృష్ణా మిగులు జలాలని మనం వాడుకోవచ్చని చెప్పిన తొలి నాయకుడు ఎన్టీఆర్‌అని గుర్తుచేసిన ఆయన.. రాయలసీమకు నీళ్లిచ్చిన తర్వాతనే చెన్నై కి నీళ్లు వెళ్తాయని చెప్పిన నాయకుడు చంద్రబాబు అన్నారు. రాయలసీమలో పనికిరాని పార్టీకి 7 సీట్లు గెలిపించారు.. ఎక్కడో చిన్న లోపం ఉంది అన్నారు.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
శుక్రవారం 02 ఆగస్టు 2024


# కాంగ్రెస్ హయాంతో ఎక్కువ రైలు ప్రమాదాలు..

## గణాంకాలతో సహా ప్రతిపక్షాలపై కేంద్రమంత్రి ఫైర్..



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 1: "రీల్ మినిస్టర్" అంటూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విణి వైష్ణవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందు మీ రికార్డులు చూసుకోవాలని కాంగ్రెస్‌తో పాటు ఇతన ప్రతిపక్షాలకు హితవు పలికారు. కాంగ్రెస్ హయాంతో పోలిస్తే బీజేపీ ప్రభుత్వ హయాంలో రైలు ప్రమాదాలు 68 శాతం తగ్గినట్లు చెప్పారు. గురువారం లోక్‌సభలో తన ప్రసంగంలో గణాంకాల ద్వారా ప్రతిపక్షాలను తూర్పారపట్టారు. కాంగ్రెస్ హయాంలో భద్రతా చర్యల్ని విస్మరించారని, ప్రతిపక్షాలు ఇప్పుడు ఈ సమస్యని రాజకీయం చేయాలని కోరుకుంటున్నారని విమర్శించారు.

# కేరళలో మృత్యు కేళి.. మట్టిదిబ్బలకు 294మంది బలి

## గ్రౌండ్ జీరోలో రాహుల్, ప్రియాంక



ఇయ్యాల్టి న్యూస్, కేరళ, ఆగస్టు 1: కేరళలో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతి చెందినవారి సంఖ్య 294కు చేరింది. మండక్కై, చూరాల్‌మల, అత్తమాల, నూల్పుజ ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగున్నాయి. సైన్యం, నేవీ, ఎన్డీఆర్ఎఫ్ ఇతర సహాయ బృందాలు రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమయ్యాయి. ఇప్పటివరకు వందలాది మందిని కాపాడి సురక్షిత శిబిరాలకు తరలించారు. వర్షాల కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ వరసగా మూడో రోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బురదలో కూరుకుపోయిన బాధితులను గుర్తించేందుకు ఆర్మీ జాగిలాలతో అన్వేషిస్తున్నారు. కొండచరియలు విరిగిపడిన ఘటనలో 200మందికి పైగా మృతిచెందారని అధికారులు తెలిపారు. 234మంది గాయపడి వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని చెప్పారు. దాదాపు 200 మంది ఆచూకీ తెలియాల్సి ఉందన్నారు. కొండచరియలు విరిగిపడిన చూరల్‌మలలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ పర్యటించారు. సహాయక చర్యలు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీపంలోని సహాయక శిబిరాలు, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.



# 'చాక్లెట్ వడాపావ్'.. అంట... ఈ తిక్కలక్క చేసిన ప్రయోగం చూస్తే..!


ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 1:వడాపావ్ గురించి మనవారికి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పనిలేదు. మన దేశంలో ఎన్నో ఫేమస్ స్ట్రీట్ ఫుడ్స్ లో వడాపావ్ ఒకటి. ఎనిమిదేళ్ల పిల్లవాడి నుంచి ఎనభై ఏళ్ల పెద్దల వరకు పుల్లపుల్లగా, ఉప్పు, కారంగా ఉండే ఈ స్నాక్ ఐటమ్‌ని ఇష్టంగా తింటారు. ముంబై, మహారాష్ట్రలకు ఎక్కువగా గుర్తింపు పొందిన ఈ స్నాక్ ఐటమ్ ప్రపంచంలోని ఫుడ్ లవర్స్ ను కూడా మెప్పించింది. ఇటీవలే వడాపావ్‌కు అంతర్జాతీయంగా అరుదైన గుర్తింపు లభించింది. ప్రపంచంలో అత్యుత్తమ శాండ్‌విచ్‌లలో ఒకటిగా వడాపావ్‌కు స్థానం దక్కింది. టేస్ట్ అట్లాస్ ప్రపంచంలో అత్యుత్తమ శాండ్‌విచ్‌లతో ఓ జాబితా రూపొందించింది. దీంట్లో వడాపావ్ 13వ స్థానంలో నిలిచింది. అలాంటి వడాపావ్ తియ్యగా తయారు చేస్తే ఎలా ఉంటుందో ఎప్పుడైనా రుచి చూశారా..?అవును మీరు విన్నది నిజమే.. ఢిల్లీవీధుల్లో విభిన్నమైన వడాపావ్ కనిపిచింది. చాక్లెట్ వడాపావ్ వీడియో ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. వడాపావ్ పేరు వినగానే స్పైసీ డిష్ రుచి గుర్తుకు వస్తుంది. కానీ, ఇప్పుడి చాక్లెట్‌తో చేసిన వడాపావ్ ప్రయోగం ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్‌లో స్ట్రీట్ ఫుడ్ వీడియో ద్వారా పోస్ట్ చేశారు. వీడియోలో ఒక యువతి రోడ్డుపక్కన చాక్లెట్ బార్లు అమ్ముతూ కనిపించింది. వీడియో ప్రారంభంలో ఇలాంటి వడాపావ్ ఢిల్లీలో ఎక్కడా దొరకదు. నేను స్వీట్ వడాపావ్ అందిస్తున్నాను. దాని పేరు చాక్లెట్ పాన్ వడాపావ్ అంటూ ప్రచారం చేస్తోంది. అంతేకాదు. ఈ చాక్లెట్ వడాపావ్ తయారీ విధానాన్ని కూడా ఆమె వీడియోలో స్పష్టంగా చూపించింది. ఈ తియ్యటి వడాపావ్‌లో చివరకు గుల్కంద్, చాక్లెట్, చెర్రీస్ తో పాటు కట్ చేసిన బన్ మధ్యలోచాక్లెట్ సిరప్‌ను కూడా యాడ్ చేసింది. కాగా, ఈ వీడియో ఇంటర్‌నెటలో వైరల్‌గా మారింది..ఇప్పటికే 3 లక్షలకు పైగా వ్యూస్‌తో దూసుకుపోతోంది.

# ఆన్ లైన్ గేమ్ ఎఫెక్ట్.....'ముందే స్కెచ్ గీసుకున్న బాలుడు'.. ప్రాణం తీసుకుండు




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 1: మొబైల్ ఫోన్స్.. కొన్ని కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపుతున్నాయి.. కొంతమంది పిల్లలు మొబైల్స్‌లోని ఆన్‌లైన్ గేమ్స్ పట్ల ఎంతగా అడిక్ట్ అయిపోతున్నారంటే.. ప్రాణాలను తీసుకునే వరకు వెళ్తున్నారు.. ఆన్లైన్ గేమ్స్ వ్యసనంతో బంగారం లాంటి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఆ మోజులో పడి తమ జీవితాలను అంతం చేసుకుంటుండటం ఆందోళన కలిగిస్తోంది.. తాజాగా ఓ బాలుడు ఆన్లైన్ గేమ్స్ వ్యసనానికి బానిపై.. ప్రాణాలు తీసుకున్నాడు.. ముందే ఎలా దూకాలో కూడా స్కెచ్ గీసుకోని మరి.. బిల్డింగ్ పై నుంచి దూకేశాడు. ఈ షాకింగ్ ఘటన మహారాష్ట్రలోని పింప్రి-చింప్వాడ్‌లో జరిగింది..పోలీసుల కథనం ప్రకారం.. మహారాష్ట్రలోని పింప్రి-చింప్వాడ్‌కు చెందిన 16 ఏళ్ల బాలుడు తాముంటున్న భవనం 14వ అంతస్తు నుండి దూకి మరణించాడు. అతను ఆన్‌లైన్ గేమ్‌లకు బానిస కావడం ఈ విషాద సంఘటనకు దారితీసిందని ప్రాథమిక పరిశోధనలు సూచిస్తున్నాయి. . రావెట్ పోలీస్ స్టేషన్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందారని కేసు నమోదైంది.. ఆ తర్వాత కేస్ స్టడీలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి..పూణేలో 10వ తరగతి చదువుతున్న బాలుడు.. చదువులో బాగా రాణిస్తున్నాడు. అతను తన తల్లితో కలిసి కివాలేలోని రెసిడెన్షియల్ సొసైటీలో నివసిస్తున్నాడు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కివాలేలోని ఓ బాలుడు నివాస భవనం 14వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. బాలుడు తన ల్యాప్‌టాప్‌లో ఆన్‌లైన్ గేమ్ ఆడుతున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. బాలుడి గదిలో పోలీసులు రెండు స్కెచ్‌లు, ఒక నోట్‌ను కనుగొన్నారు. "లాగ్ అవుట్ నోట్" పేరుతో ఉన్న నోట్‌లో మల్టీప్లేయర్ కంబాట్ గేమ్ కోసం స్ట్రాటజీ మ్యాప్ ఉంది. అదనంగా, అతని నోట్‌బుక్‌లో అనేక ఇతర స్కెచ్‌లు.. మ్యాప్‌లు కనుగొన్నారు. స్కెచ్‌లలో ఒకటి అతని గదిని, బాల్కనీలో "జంప్"తో ఉన్న భవనాన్ని చూపించింది.. అది అతను దూకిన ప్రదేశం.."బాలుడు ఆన్‌లైన్ గేమింగ్‌కు బానిసయ్యాడని అతని కుటుంబ సభ్యులు మాకు తెలియజేసారు. మేము అతని ల్యాప్‌టాప్‌ను కూడా స్వాధీనం చేసుకున్నాము. అతని కుటుంబ సభ్యులకు పాస్‌వర్డ్ తెలియకపోవడంతో మేము దానిని ఇంకా తెరవలేదు" అని పింప్రి చింప్వాడ్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ స్వప్నా గోర్ చెప్పారు.

# పైసా మే పరమాత్మ..25 ఏండ్ల తర్వాత భర్త చెంతకు భార్య,పిల్లలు..ఇక్కడే అసలు ట్విస్ట్ ఏందంటే?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 1: మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అని కార్ల్ మార్క్స్ అన్నా డబ్బు లేని వాడు డుబ్బుకు కొరగాడు, పైసా మే పరమాత్మ అని పెద్దలు సామెతగా చెప్పినా ఇందులో ఒకటే భావం. భార్య భర్తలు, అన్నదమ్ములు, అక్క చెల్లెలు, స్నేహితులు అనే తేడా లేదు డబ్బు ఉంటే గౌరవిస్తారు. ప్రేమగా చూస్తారు. తప్పులను వెనకేసుకొచ్చి మరీ బంధాన్ని పెనవేసుకుంటారు. అయితే డబ్బులు లేని వ్యక్తులను తక్కువ భావంతో చూస్తారు. అంతేకాదు భార్య భర్తలు, తల్లి దండ్రులు పిల్లలు కూడా విడిపోయి ఒకరికొకరు కాకుండా విడివిడిగా జీవిస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్ ఝాన్సీలోని సరమావు గ్రామానికి చెందిన అనిల్ మిశ్రా అనే 60 ఏళ్ల వ్యక్తి దాదాపు 20 సంవత్సరాల తర్వాత విడిపోయిన భార్య, పిల్లలు తన వద్దకు తిరిగి వచ్చినప్పుడు ఉప్పొంగిపోయాడు. అయితే వారు ఎందుకు తన దగ్గరకు వచ్చారో తెలిసి షాక్ తిన్నాడు. అనిల్ మిశ్రాకు పెళ్లి అయిన కొత్తలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తేవి. దీంతో భార్య అనిల్ మిశ్రాని విడిచి పెట్టి తన పిల్లలతో పాటు వెళ్ళిపోయింది. అప్పటి నుంచి అసలు భర్తను కలిసే ప్రయత్నం చేయలేదు. తన భార్య, పిల్లల గురించి సమాచారం మిశ్రాకు ఏమీ తెలియలేదు. అలా 20 ఏళ్ళకు పైగా గడిచిపోయాయి.అయితే ఇటీవల సరమావు గ్రామంలోని మిశ్రాకు చెందిన భూమిని బుందేల్‌ఖండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (బిడిఎ) స్వాధీనం చేసుకుంది. నష్టపరిహారంగా మిశ్రా ఖాతాలో రూ. 28 లక్షలు జమ చేసింది. ఈ విషయం ఎలా తెలిసిందో మరి అనిల్ మిశ్రా భార్య , పిల్లలు ఇంటికి తిరిగి వచ్చారు. మిశ్రా భూమిని అమ్మిన సొమ్ముని తీసుకోవడానికి ప్రయత్నించారు. అయితే అనిల్ మిశ్రా డబ్బులు ఇవ్వడానికి నిరాకరించాడు. దీంతో భార్య, పిల్లలు రూ. 1.5 లక్షలు లాక్కొని పారిపోయారని మిశ్రా పోలీసులకు ఫిర్యాదు చేశారు.



# ఆమె భారతీయురాలా? లేక నల్లజాతీయురాలా?..

## కమలా హ్యారిస్ మూలాలపై డోనాల్డ్ ట్రంప్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 1:అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా కమలా హ్యారిస్ పోటీపడుతున్న విషయం తెలిసిందే. అయితే కమలా హ్యారిస్ ఏ జాతికి చెందినదన్న అంశంపై ట్రంప్ కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఆమె నల్లజాతీయురాలా లేక ఆమె తన జాతి వర్ణాన్ని రాజకీయాలకు వాడుకుంటోందా అని ట్రంప్ ప్రశ్నించారు. చికాగోలో జరిగిన నేషనల్ అసోసియేషన్ ఆఫ్ బ్లాక్ జర్నలిస్టు కాన్ఫరెన్స్‌లో మాజీ అధ్యక్షుడు మాట్లాడారు. కమలా హ్యారిస్‌కు భారతీయ మూలాలు ఉన్నాయని, ఆమె భారతీయ సంస్కృతిని ప్రమోట్ చేస్తోందని, కానీ కొన్నాళ్ల క్రితమే ఆమె నలుపు వర్ణానికి చెందిన మహిళ అని తెలిసిందని ట్రంప్ పేర్కొన్నారు.ఎన్నికల వేళ నల్లజాతీయురాలన్న గుర్తింపును ఆమె కోరుకుంటోందని, అందుకే ఆమె భారతీయ మూలాలు ఉన్న వ్యక్తా లేక నల్లజాతీయురాలా అన్న విషయాన్ని తెలుసుకోలేకపోతున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అమెరికా చరిత్రలో ఉపాధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన నలుపువర్ణ, దక్షిణాసియా మూలాలు ఉన్న వ్యక్తిగా కమలా హ్యారిస్ రికార్డులో నిలిచారు.భారతీయ మూలాలు ఉన్నా.. లేక నల్ల జాతీయురాలైనా.. తాను రెండింటినీ గౌరవించనున్నట్లు ట్రంప్ తెలిపారు. అధ్యక్ష ఎన్నికల రేసు ఆసక్తికరంగా మారడంతో.. ట్రంప్ వ్యక్తిగత దూషణలకు దిగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కమలా హ్యారిస్ తల్లి భారతీయురాలు. తండ్రి జమైకా నల్లజాతీయుడు.కమలా హ్యారిస్ మూలాలపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలను వైట్‌హౌజ్ ఖండించింది. ఆ వ్యాఖ్యలు అవమానకరంగా ఉన్నట్లు పేర్కొన్నది.

# హీరోయిన్ లా మస్తు అందంగా ఉన్నావ్....సినిమాల్లో ఛాన్స్ ఇప్పిస్తా అన్నాడు..ఆ తర్వాత రూమ్‌కి పిలిచి



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 1: నిర్భయ లాంటి కఠిన చట్టాలున్నప్పటికీ అత్యాచర సంఘటనలు రిపీట్ అవుతూనే ఉన్నాయి. ఎక్కడో ఓచోటల నిత్యం చిన్నారులు, మహిళల పై కామాంధులు అఘాయిత్యాలకు పాల్పడు తూనే ఉన్నారు.. తాజాగా.. హైదరాబాద్ లో ఇలాంటి సంఘటనలు తరచూ వెలుగులోకి వస్తుండటం ఆందోళన కలిగిస్తోంది.. బస్సులో ఓ డ్రైవర్ మహిళపై.. రెస్టారెంట్ లో చిన్ననాటి స్నేహితురాలిపై ఇద్దరు వ్యక్తుల లైంగిక దాడి మరువకముందే.. మరో దారుణ ఘటన చోటు చేసుకుంది.. సినిమాల్లోఛాన్స్ ఇప్పిస్తానని చెప్పి ఓ సాఫ్ట్ వేర్ యువతిపై అసిస్టెంట్ డైరెక్టర్ సిద్దార్థ్ వర్మ అత్యాచారానికి పాల్పడ్డాడు.. కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటున్న వైజాగ్ కు చెందిన సిద్దార్థ్ వర్మ(30) సినిమాల్లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.. ఈ క్రమంలో.. హైదరాబాద్ పుప్పలగూడ లో నివాసం ఉంటూ ఐటీ కారిడార్‌లోని ఓ సాఫ్ట్ వేర్ కంపెనీ లో పనిచేస్తున్న అనంతపురం ప్రాంతానికి చెందిన యువతిని ట్రాప్ చేశాడు.. తెలిసిన యువతి ద్వారా సాఫ్ట్ వేర్ యువతిని పరిచయం చేసుకున్న సిద్దార్థ్ వర్మ.. ఆమె నంబర్ తీసుకున్నాడు.. ఆ తర్వాత సినిమాల్లో ఛాన్స్ ఇప్పిస్తానంటూ ఆ యువతిని నమ్మించాడు.ఈ క్రమంలో సిద్దార్థ్ వర్మ యువతిని ఓ రోజు డిన్నర్ పేరిట తాను ఉంటున్న ఇంటికి పిలిచాడు.. కూల్ డ్రింక్‌లో మత్తు మందు కలిపి ఇచ్చి యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు.. ఇలా యువతిపై సిద్దార్థ్ వర్మ.. పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో ఆ యువతి.. సిద్దార్థ్ వర్మ పై గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేసింది.. దీంతో కేసు నమోదు చేసుకొన్న గచ్చిబౌలి పోలీసులు సిద్దార్థ్ వర్మ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# హమాస్ మిలిటరీ చీఫ్‌ని లేపేసిన ఇజ్రాయిల్..

## అక్టోబర్ 7 దాడులకు ప్రధాన సూత్రధారి..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 1: హమాస్ కీలక వ్యక్తుల్ని టార్గెట్ చేసి మరీ లేపేస్తోంది ఇజ్రాయిల్. ఇరాన్ టెహ్రాన్‌లో హమాస్ పొలిటికల్ బ్యూరో చీఫ్ ఇస్మాయిల్ హనియే హత్యకు ఒక రోజు తర్వాత ఇజ్రాయిల్ కీలక విషయాన్ని వెలుగులోకి తెచ్చింది. గాజాలో హమాస్ మిలిటరీ చీఫ్‌గా ఉన్న మహ్మద్ దీఫ్‌ని హతమార్చినట్లు ప్రకటించింది. అయితే, హనియే హత్యలో తమ ప్రమేయం లేదని ఇజ్రాయిల్ చెప్పింది. మహ్మద్ దీఫ్ విషయంలో మాత్రం అలా కాకుండా గత నెలలో తాము చేసిన గాజా వైమానిక దాడిలో మరణించినట్లు గురువారం ధ్రువీకరించింది.హనియే హత్యకు గురైన ఒక రోజు తర్వాత ఈ పరిణామం చోటు చేసుకుంది. హనియే హత్యలో ఇజ్రాయిల్ పాత్ర ఉందని హమాస్ ఆరోపించినప్పటికీ, వీటిపై ఇజ్రాయిల్ మాత్రం సైలెంట్‌గా ఉంది. మహ్మద్ దీఫ్ అక్టోబర్ 07 నాటి దాడులకు ప్రధాన సూత్రధారిగా ఉన్నాడు. గతేడాది ఇజ్రాయిల్‌పై జరిగిన దాడిలో 1200 మంది చనిపోగా, 240 మందిని బందీలుగా హమాస్ పట్టుకుని గాజాలోకి తీసుకెళ్లింది. అప్పటి నుంచి దీఫ్ టార్గెట్‌గా ఇజ్రాయిల్ మిలిటరీ ఆపరేషన్స్ చేస్తోంది."మేము ఇప్పుడు ధృవీకరించగలము: మహ్మద్ దీఫ్ తొలగించబడ్డాడు" హమాస్ రాజకీయ కార్యకలాపాలకు నాయకత్వం వహించిన ఇస్మాయిల్ హనియే అంత్యక్రియల ఊరేగింపు కోసం టెహ్రాన్‌లో భారీగా హాజరైన నేపథ్యంలో ఇజ్రాయిల్ డిఫెన్స్ పోర్సెస్ ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని ప్రకటించింది.

# వయనాడ్ కొండచరియలు విరిగిపడిన ప్రాంతం ..13 ఫుట్‌బాల్ మైదానాలతో సమానం: ఇస్రో..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 1: ప్రకృతి అందాలకు నెలవైన వయనాడ్ ప్రాంతం ప్రస్తుతం మృతుల దిబ్బను తలపిస్తోంది. ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ వర్షం కారణంగా వాయనాడ్‌లో మంగళవారం మూడు కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో చాలా గ్రామాలు నామరూపాలు లేకుండా పోయాయి. ప్రజలు చాలా మంది బురద కింద సమాధి అయ్యారు. ఈ ప్రకృతి విపత్తులో 293 మంది చనిపోయారు. ఇండియన్ ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ రెస్క్యూ కార్యక్రమాల్లో నిమగ్నమై ఉంది. ఇప్పటి వరకు 1000 మందిని రక్షించింది. రోజురోజుకి మృతుల సంఖ్య పెరుగుతూనే ఉంది. మరో 240 మంది ఇప్పటికీ కనిపించడం లేదు.ఇస్రోతో పాటు యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ తాజాగా శాటిలైట్ చిత్రాలు ఈ విపత్తు ఏ మేరకు ఉందనే విషయాన్ని అంచనా వేశాయి. కొండచరియలు విరిగిపడిన ప్రాంతం 13 కంటే ఎక్కువ ఫుట్‌బాల్ మైదానాలతో సమానంగా ఉందని అంచనా వేసింది.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

04

శుక్రవారం 02 ఆగస్టు 2024

# చూసి ముర్వాలే

## పాతికేళ్లపాటు నాన్న సంపాదించిందంతా మొత్తం పోయింది..నటుడు రఘుబాబు



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 1: గిరిబాబు తనయుడు రఘుబాబు మంచి కమెడియన్ అని ప్రత్యేకంగా చెప్పుకోవలసిన పని లేదు. తాజాగా 'ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. " మా సొంత బ్యానర్ పై నాన్న సినిమాలు నిర్మిస్తూ ఉండేవారు. 1990లో తమ్ముడు హీరోగా 'ఇంద్రజిత్' సినిమాను నిర్మించాము. అప్పట్లోనే ఆ సినిమా కోసం 50 లక్షలు ఖర్చుపెట్టాము. సినిమా బాగానే ఆడింది .. కానీ డబ్బులు మా వరకూ రాలేదు" అని అన్నారు. "నిజానికి ఆ సినిమాను రిలీజ్ చేయడం కోసమే నాన్న చాలా ఇబ్బందులు పడ్డారు. రిలీజ్ చేసిన తరువాత చూస్తే మాకు చాలా పెద్ద మొత్తంలో నష్టాలు వచ్చాయి. నిజానికి సినిమా బయటపడిపోయిన తరువాత ఎవరూ ఎవరినీ పట్టించుకోరు. కానీ నాన్న గారు అలా కాదు, మాకు రూపాయి రావలసి ఉంది అంటూ ఎవరూ గేటు ముందుకు రాకూడదనేది ఆయన పద్ధతి" అని చెప్పారు. 'ఇంద్రజిత్' సినిమా కారణంగా వచ్చిన నష్టాలను పూడ్చడం కోసం, నాన్నగారు స్థిరాస్తులను అమ్మేశారు. ఆయన 20 - 25 సంవత్సరాలుగా సంపాదించిందంతా పోయింది. కాలం కలిసొస్తే మళ్లీ సంపాదించుకుందాం .. లేదంటే ఊరు వెళ్లిపోదామని నాన్న చెప్పాడు. అలా ఎన్నో ఇబ్బందులను తట్టుకుని నిలబడటం జరిగింది" అని చెప్పారు.

## డీప్ నెక్ డ్రెస్‌లో హాట్ బ్యూటీ.. సీరత్ కపూర్‌ను పొగడ్తలతో ముంచేస్తున్న ఫ్యాన్స్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 1: హీరోయిన్ సీరత్ కపూర్ తన లేటెస్ట్ ఫోటోలను ఇన్?స్టాలో పోస్ట్ చేసింది. ఈ ఫోటోలకు ఆమె ఫ్యాన్స్ తెగ పొగిడేస్తూ కామెంట్లు పెడుతున్నారు.




## అందుకే రెండో పెళ్లి చేసుకోలేదు : రేణూ దేశాయ్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 1: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాజీ భార్య సినీ నటి రేణూ దేశాయ్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. పవన్ కళ్యాణ్‌తో విడిపోయిన అనంతరం తనకంటూ మల్టీ టాలెంటెడ్ పర్సన్ సేవా దృక్పథం ఉన్న వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకుంది.అయితే పవన్‌తో విడిపోయిన కొన్ని రోజులకు తాను రెండో పెళ్లి చేసుకుంటున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఎంగేజ్‌మెంట్ కూడా గ్రాండ్‌గా చేసుకుంది. అయితే కారణం ఎంటో తెలిదు. సడన్‌గా ఎంగేజ్మెంట్ తర్వాత ఆ పెళ్లిని రద్దు చేసుకొని ప్రస్తుతం తన పిల్లలతో గడుపుతుంది. అప్పుడప్పుడు తన పర్సనల్, ప్రొఫెషనల్ విషయాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఉంటుంది. అయితే తాను రెండో పెళ్లి చేసుకోకపోవడానికి గల కారణాన్ని తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించింది. నా చిన్నప్పుడు తన తల్లిదండ్రులు నేను అమ్మాయిగా పుట్టాను అని చాలా బాధపడ్డారు. తండ్రి అయితే నన్ను తాకేందుకు కూడా ఇష్టపడలేదని తెలిపింది. అప్పట్లో ఆడపిల్ల పుడితే చంపేసేవారు అయితే నా పేరెంట్స్ చదువుకున్నవారు కావడంతో నన్ను అలా చేయలేదు. పేరెంట్స్ ఉండి కూడా వారి ప్రేమను నేను దక్కించుకోలేకపోయాను. అయితే విడాకుల ప్రకటించిన అనంతరం నా పేరెంట్స్ నన్ను దగ్గరికి కూడా తీసుకోలేదు. అది నన్ను చాలా బాధపెట్టింది. నాలాగే నా పిల్లల జీవితం నాశనం కాకూడదని.. అందుకే రెండో వివాహానికి ఎంగేజ్మెంట్ చేసుకున్న కూడా తర్వాత క్యాన్సిల్ చేసుకున్నట్లు వెల్లడించింది. ఇక విడాకుల అనంతరం 17 ఏండ్లుగా సినిమాలకు దూరంగా ఉన్న రేణు దేశాయ్.. తాజాగా రవితేజ హీరోగా నటించిన టైగర్ నాగేశ్వర రావు అనే సినిమాలో కీలక పాత్ర పోషించింది.



## ఎట్టకేలకు సమంత....వరుణ్ ధావన్ సిటాడెల్ స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్..




ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 1: బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్, సమంత జంటగా నటిస్తోన్న వెబ్ సిరీస్ సిటాడెల్. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో ఈ సిరీస్ రూపు దిద్దుకుంటోంది. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సిరీస్ పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలే ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి కాగా.. పోస్టు ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.ఇక ఈ సిరీస్ ఎప్పుడెప్పుడు స్ట్రీమింగ్ అవుతుందా అని ఎంతో మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారికి ఇది శుభవార్త. ఈ సిరీస్ స్ట్రీమింగ్ తేదీని ప్రకటించారు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్‌లో నవంబర్ 7 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు రాజ్ అండ్ డీకే ప్రకటించారు. అంతేకాదండోయ్.. టీజర్ సైతం విడుదల చేశారు. హిందీతో పాటు, భారతీయ భాషల్లో ఈ సిరీస్‌కు అందుబాటులోకి తెచ్చే అవకాశాలు ఉన్నాయి. కేకే మేనన్, సిమ్రన్, సోహమ్ మజుందార్ తదితరులు కీలక పాత్రల్లో పోషించారు. ఈ సిరీస్ కోసం సమంత ప్రత్యేకంగా సిద్ధమైంది. మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకుంది. 1990ల నేపథ్యంలో ఈ సిరీస్ సాగనున్నట్లుగా తెలుస్తోంది. ఎలాంటి డూప్‌లు లేకుండా సమంత యాక్షన్ సన్నివేశాల్లో నటించిందట.

### పంచదార బొమ్మలా వర్ష బొల్లమ్మ..

## క్యూట్ ఫోటోలు అదుర్స్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 1: క్యూట్ హీరోయిన్ వర్ష బొల్లమ్మ తన లేటెస్ట్ ఫోటోలను ఇన్?స్టాలో షేర్ చేసింది. ఫోటోలకు క్యూట్? ఫోజులిస్తూ అందంగా కనిపించింది.



## నిదురించే రాతిరిలో తారకలా వెలిగిపోతూ రవీనా.. ఏజ్ జస్ట్ నంబర్ మాత్రమే..!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 1: చేరువైందని ప్రత్యేకంగా చెప్పుకుంటే కానీ గుర్తించలేరు..అంతలా వెలిగిపోతోంది రవీనా టాండన్. నెటిజన్లు అయితే రవీనా కాదు నవీనా అంటున్నారు... రీసెంట్ ఫొటోస్ చూస్తే మీరూ అదే అంటారు





## బిగ్‌బాస్ దివి షాకింగ్ లుక్...పొట్టి నిక్కర్లో రెచ్చిపోతూ గ్లామర్ షో

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 1: బిగ్‌బాస్ ఫేం దివి షాకింగ్ ఫోటోలు షేర్ చేసింది. బుల్లి నిక్కర్లో ఈ భామ రెచ్చిపోయి గ్లామర్ షో చేసింది. తాజాగా ఈ ఫోటో తన ఇన్‌స్టాగ్రామ్‌లో వేదికగా షేర్ చేసింది.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
RNI NO. T/TG/2024/ 1093 ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.